**TELUGU TELANGANA (CODE - 189)**
**MARKING SCHEME**
**CLASS XII (2025-26)**

**Time : 3 hours** **Marks : 80**

## Section-A (విభాగం –ఎ)

**1. కింది గద్య అంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1 =5**

I. C. చిన్న చిన్న అడుగులతో 1 మార్కు

II. A. కె. శ్రీనివాస్ 1 మార్కు

III. C. పోస్టాఫీస్ 1 మార్కు

IV. D. కవుల సంచిక 1 మార్కు

V. B. ఆంధ్రజ్యోతి 1 మార్కు

**2. కింది పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

I. C. నల్ల వాళ్ళు 1 మార్కు

II. B.కనపర్తి రామచంద్రాచార్యులు 1 మార్కు

III. A. ఏడాది 1 మార్కు

IV. A. నెమలి 1 మార్కు

V. D. ఉద్వాసన 1 మార్కు

**3) కింది గద్యాంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

I. A. ఉద్దండులైన సంస్కృతాంధ్ర పండితులు 1 మార్కు

II. B. ఉర్దూ 1 మార్కు

III. B. అక్షరాస్యులైన ప్రజల సంఖ్య 1 మార్కు

IV. B. గద్వాల, వనపర్తి, ఆత్మకూరు 1 మార్కు

V. B. నాటకాలను 1 మార్కు

## Section-B( విభాగం – బి)

**4. కింది అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి జవాబులు గుర్తించి రాయండి. 5×1=5**

I. A.సరస్వతి 1 మార్కు

II. D. అర్థాంతరన్యాసం 1 మార్కు

III. B. క్రమాలంకారం 1 మార్కు

IV. C. సామాన్యాన్ని విశేషం చేతగాని విశేషాన్ని సామాన్యం చేతగాని సమర్థించి చెప్పడం 1 మార్కు

V. B. నానార్థాల సంశ్రయం 1 మార్కు

VI. C.అతిశయోక్తి 1 మార్కు

VII. C. పదాలను ఒక క్రమ పద్ధతిలో వాడి క్రమ పద్ధతిలో ఉన్న పదాలతో సమన్వయం చేయడం. 1 మార్కు

**5. కింది ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి. 5×1=5**

I .D మత్తేభము 1 మార్కు

II. B స - త్సం 1 మార్కు

III. C. స భ ర న మ య వ 1 మార్కు

IV. C. 13 1 మార్కు

V. C. సీసము 1 మార్కు

VI. D.5 1 మార్కు

VII. A .1-4 గణాల మొదటి అక్షరాలకు 1 మార్కు

**6. కింది పద్యాలలో ఒకదానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థాలు రాయండి. 1×6=6**

భూవరా = ఓ భగీరథ మహారాజా !

గగన ధునీ = ఆకాశ నదియైన గంగానది యొక్క

నిపాతమున్ = క్రిందికి వచ్చి పడుటను

(జగత్ + ప్రభుడు + ఐన) = లోకాలకన్నింటికీ ప్రభువైన

త్రిలోచనుండు = ముక్కంటియూ;

సర్వగుడు = అన్నింటనూ వ్యాపించి యున్నవాడగు (పరమేశ్వరుడు)

(సహింపన్ + చాలున్) = సహింపగలుగుతాడు

అనవద్య = స్వచ్ఛమైన

తపః + మహిమన్ = గొప్ప తపస్సు

ఆతనిన్ = ఆ ఈశ్వరుని

ప్రసన్నున్ = సంతోషించు వానిగా

(చేయగన్ + తగున్)= చేయుట న్యాయము

కరుణన్ = దయతో

అతడు = ఆ శివుడు

(మేలు + అని)= మంచిది అలాగే

పల్కినన్= మాట్లాడితే

(సుర + ఆపగ)= దేవతల నది గంగ

ఉదగ్ర = ఎత్తైన (గొప్పదైన)

మస్తకము పైన్ = శిరస్సు పై

తత్+క్షణము = వెంటనే

అందు = ఆ శిరస్సు పైననే

పడున్ = పడుతుంది (గంగ పడుతుంది)

**(లేదా)**

పాపము చేతన్ = పాపము చేయుట చేత

(సారము + ధర్మమున్) = శ్రేష్ఠమైన ధర్మమునూ

బొంకుచేన్ = అసత్యము చేత

విమల సత్యమున్ = నిర్మలమైన సత్యమునూ

పారమున్ = ఆవలి ఒడ్డును (అనగా తన లక్ష్యాన్ని)

పొందలేక = చేరలేక (గట్టెక్కలేక)

(చెడబాఱినది + ఐన) = బాగా చెడిపోయినదైన

అవస్థన్ = స్థితిలో

దక్షులు = సమర్థులయినవారు

ఎవ్వారలు = ఎవరైతే

(ఉపేక్ష + చేసిరి) = ఉపేక్షించారోఆ స్థితి

వారలచేటు = వారివల్ల కలిగిన కీడు (వారికి కలిగిన కీడు)

అగున్ = అవుతుంది

కాని = కాని

దైవము = దైవము / దేవుడు

ధర్మ నిస్తారకము = ధర్మాన్ని ఉద్ధరించేది

అయ్యున్ = అవుతూ

సత్యశుభదాయకము = సత్యానికి, శుభాన్ని కల్గించేది

(అయ్యును + ఉండెడిన్) = అవుతూ, ఉంటుంది

**7. కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>ఒకదానికి</u> 100 పదాలలో సమాధానం రాయండి.** **1×5=5**

I. భగీరథ ప్రయత్నం మోతులూరి పండరీనాథరావు - శ్రీమత్ పండరీ నాథ రామాయణం - బాలకాండ ద్వితీయాశ్వాసం భగీరథుని తీవ్రమైన తపస్సు - బ్రహ్మ ప్రత్యక్షం కావడము - గంగ నేలపైకి వచ్చుటకు కోరడం - గంగను భరించుట గురించి ప్రశ్నించుట – శివునికై దుష్కరతపస్సు - శివప్రత్యక్షం- గంగా ప్రవాహం - శివుని పాతాళానికి తోక్కే ప్రయత్నము - గంగా - జహ్నుముని గంగా జలం తో ముంచుట

II. శ్రీకృష్ణుడు, పాండవ రాయబారిగా వచ్చి, ధృతరాష్ట్రునికి యుద్ధం వల్ల జరిగే నష్టాల్ని ఇలా చెప్పాడు. "పాండవులకూ, కౌరవులకూ మధ్య యుద్ధమే జరిగితే, అది నాకూ, నీకూ, ఈ కురువంశానికి అంతకూ, ఈ రాజ సమూహానికంతటికీ, ఈ సమస్త భూమండలానికీ, మహాపద సంభవిస్తుంది. - వీరు ఇద్దరూ యుద్ధము చేసి మరణించడం కంటె, వారంతా నీ బలములై నీతో కలిసి మెలిసి ఉండడం మంచిది. -రాజా ! నీవు సంధి విషయమై ఉపేక్ష చేస్తే, అది కౌరవ పాండవులకే కాక, భూమిపై ఉన్న సమస్త జనులకూ, ఆపద కల్గించినట్లవుతుంది. చివరకు కీడు సంభవిస్తుంది. - అందమైన వారి శరీరాల్లో పదునైన ఆయుధాలు దిగి, వారు నేలకూలడాన్ని సహింపలేము.

ధృతరాష్ట్ర మహారాజా.! కౌరవ పాండవులలో, ఎవరి ప్రవర్తన ఎలా ఉన్నా, దానివల్ల కలిగే మంచి చెడులు, నీకే చెందుతాయి - యుద్ధం చేస్తే, వారి మరణాన్ని చూస్తూ ఉండలేము. పదునైన ఆయుధాలు, అందమైన వారి శరీరాల్లో దిగి, యుద్ధంలో వారు నేలకూలడాన్ని మనము సహింపలేము.

**8. కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>మూడింటికి</u> ఏకవాక్య సమాధానాలు రాయండి.** **3×1=3**

I.నాకము అనగా దుఃఖము లేనిది అంటే స్వర్గ లోకము.

II.కనపర్తి గారు రాసిన కోకిల కవిత నైమిశారణ్యం కావ్యం లోనిది.

III. పాండవులు శాంత శూరులు.

IV.కోకిల కు వేదిక పచ్చని చెట్టు

V. తిక్కన సోమయాజి మహాభారతాన్ని గణపతి దేవునికి వినిపించారు.

VI. సగరుల భస్మం పాతాళ లోకంలో ఉంది.

**9. కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>రెండింటికి</u> 100 పదాలలో సమాధానాలు రాయండి.** **2×5=10**

I. మగధ దేశంలో ఒక అడవిలో చాలా రోజులుగా జింక, కాకి స్నేహంగా ఉండేవి. - నక్క జింక మాంసాన్ని ఎలాగైనా తినాలని అనుకొని జింకకు మాయమాటలు చెప్పి దానిని నమ్మించింది. - జింకతో స్నేహము - జింక, నక్క మాటలు నమ్మింది. - కొత్తగా వచ్చినవారిని నమ్మరాదని కాకి, జింకను హెచ్చరించింది. కొత్తగా వచ్చిన పిల్లిని నమ్మి చనిపోయిన గద్దను గూర్చి కాకి చెప్పింది. - కాకి, జింక, నక్క స్నేహంగా ఉండసాగాయి. ఒకరోజున ఆ పొలము యజమాని పొలములో వలను పన్ని ఇంటికి వెళ్ళాడు. - జింక వలలో చిక్కు పడింది. నక్క సంతోషించింది. - తన్ను రక్షించమని జింక, నక్కను అడిగింది. - నక్క తప్పించుకొంది. - నక్క చేసిన మోసాన్ని కాకి తెలిసికొంది.- కాకి ఉపాయం - . జింక పారిపోయింది.

**నీతి** : పరులకు హాని చేయగోరువారు, తామే చెడిపోదురు.

II. తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉంది. సాహిత్యములో ప్రశస్తమైన గణుతికెక్కిన గ్రంథాలు మూడు. భారతము, భాగవతము, రామాయణము, ఏకశిలా నగరములోని గణపతి దేవుని ఆస్థానంలో, తిక్కన భారతావిష్కరణ జరిగింది. భాస్కర రామాయణము రాసిన భాస్కరుడు, మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుడు అయ్యలార్యుడు, తెలంగాణా ప్రాంతము వారే. మహాభాగవతము వ్రాసిన పోతనామాత్యుడు, తెలంగాణా ప్రాంతీయుడే. మారన మార్కండేయ పురాణాన్ని, ఈ ప్రాంతములోని వ్రాశాడు. మొట్టమొదటి అచ్చ తెలుగు కావ్యము 'యయాతి చరిత్ర'ను రచించిన పొన్నగంటి తెలగన్న, తెలంగాణా ప్రాంతమువాడే. జానుతెనుగులో బసవ పురాణాన్ని రచించిన పాల్కురికి సోమనాథుడు, తెలంగాణావాడే. ఈ విధంగా ప్రాచీన తెలుగు సాహిత్యం తెలంగాణాలో వర్ధిల్లింది. తరువాత కూడా ఇక్కడ తెలుగు సాహిత్యం వృద్ధి చెందింది.

III. సురవరం ప్రతాపరెడ్డి గారు సంపన్న కుటుంబీకులు. బి.ఎ.బి.ఎల్ పట్టభద్రులు. వీరు తమ జీవితమునంతా తెలుగు భాషాభివృద్ధికి అర్పించిన త్యాగమూర్తులు. వీరు బహుభాషావేత్తలు. అనేక గ్రంథాలు వ్రాశారు. వీరు ఉత్తమ శ్రేణికి చెందిన పరిశోధకులు. నిర్భయంగా వీరు గోల్కొండ పత్రికను నడపిన సంపాదకులు.
ఈయన గోల్కొండ పత్రికలో వ్రాసిన సంపాదకీయాలు, అనేక విషయాలకు సంబంధించిన విజ్ఞాన నిక్షేపాలు. వీరు రామాయణ రహస్యాలు, హిందువుల పండుగలు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర మొదలైన పరిశోధనాత్మకమైన గ్రంథాలను వ్రాశారు. వీరు కవులు, కథకులు, విమర్శకులు, వ్యాసకర్తలు. ప్రతాపరెడ్డిగారు, బహుముఖ ప్రతిభా సంపన్నులు. వీరు వ్రాసిన 'నిరీక్షణ' వంటి చిన్న కథలు, కథానికా వాఙ్మయములో మొదటి తరగతికి చెందుతాయి.

IV. ప్రతి ఒక్కరిలోనూ 'సృజనాత్మకత' ఉంటుంది. సందేహం లేదు. కాని దాన్ని వ్యక్తీకరింప చేయాలంటే, ఏకాగ్రప్రయత్నం చేయవలసి ఉంటుంది. ప్రతి హృదయమూ సృజనాత్మకమే. ప్రతి హృదయంలోనూ కుతూహలం

ఉంటుంది. పిల్లలు ప్రశ్నలు అడుగుతున్నప్పుడు మనము వాటికి జవాబులు చెప్పి తీరాలి. ఈ పని చిన్నప్పటి నుండీ చేయగలిగితే, 'సృజనాత్మకత' వికసిస్తుంది. సుందర హృదయాలు, సృజనాత్మకత నిలయాలు. సృజనాత్మకత మన మనస్సుల్లో భావాలను చిత్రములుగా, కథలుగా, కవితలుగా మారుస్తుంది. అభ్యసనం సృజనాత్మకతను కలిగిస్తుంది. సృజనాత్మకత ఆలోచనలను ఇస్తుంది.

**10. కింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.** **3×1=3**

I.రామానుజరావు స్థాపించిన సాహిత్య పత్రిక శోభ.

II. చిన్నయసూరి గారు తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా శ్రీ పెరంబుదూరులో జన్మించారు.

III. దేవులపల్లి రామానుజ రావు గారి స్వగ్రామం వరంగల్లు.

IV. పంచతంత్ర, హితోపదేశ గ్రంథాలు నీతిచంద్రికకు ఆధార గ్రంథాలు.

V. వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తక రచయిత ఏపీజే అబ్దుల్ కలాం గారు.

VI. మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం మేధ

**11. కింద ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి 120 పదాలలో జవాబు రాయండి.** **1×6=6**

I. ప్రొఫెసర్ ఫ్రాంక్ స్మిత్ గారు. రామకృష్ణయ్యను ఎమ్.ఇ.డి లో చేర్చుకొన్నారు. - రామకృష్ణయ్య పరిశోధన చేయాలని నిర్ణయించుకున్నాడు. - రామకృష్ణయ్య రోజు తాను నోట్ చేసిన పాయింట్లపై, ప్రొఫెసర్ గారితో డిస్కస్ చేసేవాడు. -డబ్బులేక లంకణాలతోనే చదువు కొనసాగించాడు. ఇండియా హౌజ్ లైబ్రరీలో 8 గంటలు పుస్తకాలు చదివేవాడు. కలోనియల్ సెంటర్లో రాత్రి చౌకీదారుగా పనిచేశాడు. ఆ పనులు చేస్తూనే రాత్రి 10 గం॥వరకు చదివేవాడు. రాత్రి వీరాస్వామి రెస్టారెంట్లో పనిచేసేవాడు. ప్రొఫెసర్ గారు చెప్పినట్లు రామకృష్ణయ్య థీసీస్ వ్రాసి, దానిని టైపు చేయించేవాడు. ప్రొఫెసరుగారు ప్రతి బుధవారం రామకృష్ణయ్యకు సలహాలు ఇచ్చేవారు. రామకృష్ణయ్య విద్యా చరిత్ర' అనే వ్యాసాన్ని వ్రాశాడు. -1946లో రామకృష్ణయ్య ఎమ్.ఇ.డి పాసయ్యాడు.

II. రామకృష్ణయ్యగారు తన పాసుపోర్టు దరఖాస్తుతో తన రెండు చిన్న ఫోటోలూ, రూ॥10 ఫీజుతో ఉస్మానాబాద్ కలెక్టరుకు ఒక దరఖాస్తు పంపాడు- రామకృష్ణయ్య హైదరాబాదు వెళ్ళి, బ్రిటిష్ రెసిడెంట్ గారి ఆఫీసుకు వెళ్ళారు. - అక్కడి వారు పాసుపోర్టు రాడానికి ఒక సంవత్సరం పడుతుంది అన్నారు. రామకృష్ణయ్య బ్రతిమాలాడు. ఆయన రామకృష్ణయ్యకు సలహా – నవాబుజంగ్ గారు నిజాం ప్రభుత్వ సిఫారసు లేఖ - యూనివర్సిటీ అడ్మిషను దొరికినట్లు కాగితం చూపిస్తేనేకాని, పాసుపోర్టు ఇవ్వనని చెప్పాడు - రామకృష్ణయ్య మీర్జా అలీ గారి సలహాపై ఎడింబరో విశ్వవిద్యాలయానికి పిహెచ్ డి అడ్మిషన్ కోసం- టెలిగ్రాము రామకృష్ణయ్య ఆ జవాబుకోసం రెండు రోజులు ఎదురు చూసి- తన పని ఒక మిత్రునికి అప్పగించాడు- ఆ మిత్రుడు బ్రిటన్ నుండి వచ్చిన జవాబును రెసిడెంటులో

చూపించాననీ, పాసుపోర్టు ఇవ్వనన్నారనీ వ్రాశాడు. - 10వేల రూపాయలు రామకృష్ణయ్య వద్ద ఖర్చులకు ఉన్నట్లు చూపిస్తేనే, పాసుపోర్టు - మీర్ రాజా అలీగారి సాయంతో, కోర్టు సర్టిఫికెట్ సంపాదించి, పాస్ పోర్ట్- సాధించాడు.

**12. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 100 పదాలలో సమాధానాలు రాయండి. 2×5=10**

I. కృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో అగ్రగణ్యుడు - పెద్దన కవితా ప్రతిభకి గీటురాయి అనదగిన మనుచరిత్రలో సిద్ధుని వృత్తాంతం, మనోరమా వృత్తాంతం, ఇందీవరాక్షుని వృత్తాంతం ,విభావసికళావతుల వృత్తాంతం మొదలైనవి ఉన్నా అందరినీ అలరించి, పెద్దనకి కీర్తిని తెచ్చి పెట్టింది వరూధినీ ప్రవరాఖ్యుల ఘట్టమే. – విశిష్ట వర్ణనలు మనుచరిత్రలో కనపడతాయి. ప్రవరుడు చూసిన హిమాలయాన్ని పెద్దన తన వర్ణనా చాతుర్యంతో పాఠకులకి చూపిస్తాడు.

II. దాశరథి సామ్యవాద దృక్పథం కలవాడు - పాశ్చాత్య దేశాల సామ్రాజ్యవాదాన్ని నిరసించాడు -"నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజావాటి అని అన్నారు". - దాశరథి కవిత్వం ప్రధానంగా అభ్యుదయ దృక్పథం కలది. సామ్యవాదం ఆశించినాడు. - దాశరథి అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడిగా కొత్త కవిత్వాన్ని సామాజిక అభ్యుదయాన్ని స్పష్టంగా ప్రకటించారు - నిజాం నవాబును పిశాచమనటం, ముసలి నక్క అనటం నిజాం నవాబు జన్మజన్మల బూజు అనటానికి ఎన్నో గుండెలు కావాలి - దానికి ఫలితంగా ఇనుప గొలుసులు వరించాయి. దాశరథిలో నిరసన మరింత తీవ్రమైంది.

III. ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవితా మహాప్రస్థాన యుగకర్త - శ్రీశ్రీ - దాదాపు 1930 నుంచీ ఆంధ్రసాహిత్యానికి సామాజిక స్పృహతోపాటు అంతర్జాతీయ దృక్పథాన్ని నేర్పారు- శ్రీశ్రీ- విప్లవ సంఘం అధ్యక్షుడయ్యారు. ఆయన ఆశయాలకి వైరుధ్యం కూడా లేకపోలేదు.- ఏది ఏమైనా శ్రీశ్రీ ఒక యుగ కర్త అనిపించుకున్నాడు- మహాప్రస్థానంలో 40 ఖండికలు ఉన్నాయి.-మహా ప్రస్థానంలో మొదటి కవిత మహాప్రస్థానం.-" నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి- ఆహుతిచ్చాను. "ఇక్కడ నేను అంటే - శ్రీశ్రీ కాదు- శ్రీ శ్రీ కంఠంతో పలుకుతున్న శ్రామికుడు. -ప్రపంచ అభ్యుదయం కోసం శ్రీశ్రీ ఎన్నో త్యాగాలు చేశారు.

IV. భక్తితత్త్వం: శ్రీ కాళహస్తీశ్వర మహాత్మ్యం క్షేత్రమహాత్మ్యాన్ని తెలిపే కావ్యం భక్తుల కథలే వర్ణించబడ్డాయి. పోతన తర్వాత రాజనిరసనతో దేవునికి అంకితం ఇచ్చి -దైవ భక్తి వస్తువుగా గల రచనలు చేసిన భక్తకవి ధూర్జటి. శ్రీ అంటే సాలెపురుగు. కాళమంటే పాము. హస్తి అంటే ఏనుగు. ఈ మూడింటి ఐతిహ్యం వల్ల 'శ్రీ కాళహస్తి' అనే పేరు వచ్చింది. ఈ మూడు కాకరాజు దాసి, వసిష్ఠుడు, బ్రహ్మ, తిన్నడు, శివబ్రాహ్మణుడు, నత్కీరుడు, వేశ్యాపుత్రికలు, నృసింహభూపాలుడు. అందరూ అకుంఠిత భక్తితో శివుని ఆరాధించి ముక్తి పొందారు. ఈ పాత్రల ద్వారా జపతపాల వంటి నియమాలు పాటించకున్నా భక్తితో పూజిస్తే చాలు ముక్తి లభిస్తుందని తెలియజేయబడింది. వసిష్ఠుని వృత్తాంతంలో భూదేవి విధంగా హితవు చెప్తుంది-నృసింహభూపాలుడు అందరూ అకుంఠిత భక్తితో శివుని ఆరాధించి

ముక్తిని పొందారు.  సంసారం పట్ల విరక్తి కలిగినప్పుడు ఆత్మహత్య అవివేకం. ఈశ్వరుని సేవించటమే మార్గమని చెప్పబడింది. తిన్నడికి కళలో కనిపించిన ఈశ్వరుని వర్ణించడంలో ధూర్జటి భక్తిపారవశ్యం వ్యక్తమవుతుంది.

**13. ఏదైనా ఒకదానికి సంభాషణ రాయండి.** **1×6=6**

I. హనీఫ్ - తాసిల్దారు గారు నమస్కారం! నా పేరు హనీఫ్.

తాసిల్దారు - నమస్తే చెప్పు బాబు ఏ పని మీద వచ్చావు ?

హనీఫ్ - ఆదాయ పత్రం కొరకు దరఖాస్తు చేసుకుందామని వచ్చాను సార్!

తాసిల్దారు - దరఖాస్తు తెచ్చావా వివరాలు అన్నీ ఉన్నాయా?

హనీఫ్ - ఉన్నాయి సార్ సంబంధిత పత్రాలన్నీ జతపరిచాను. ఈ ఆదాయ పత్రం నాకెంతో ఉపయోగపడుతుంది సర్.

తాసిల్దారు - ఉపకార వేతనం ఏ రకంగా ఉపయోగిస్తావు?

హనీఫ్ - ఉపకార వేతనంతో పుస్తకాలు దుస్తులు ఇతర వస్తువులు కొనడానికి తల్లిదండ్రులపై ఆధారపడే ఇబ్బంది ఉండదు సర్.

తాసిల్దారు - మంచిది నేను కూడా ఉపకార వేతనం సాయంతోనే ఎంఏ వరకు చదివాను.

హనీఫ్ - అలాగే సర్! మరి ఆదాయపత్రం ఎప్పుడు ఇస్తారు?

తాసిల్దారు - రెండు రోజుల్లో

తాసిల్దారు - ధన్యవాదాలు సర్!

II. రాకేష్ - నమస్తే శ్రీనివాస్ సార్! నా పేరు రాకేష్  నేను ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థిని మాట్లాడుతున్నాను.

శ్రీనివాస్- నమస్తే శ్రీనివాస్ నిన్న మీ కళాశాలలో వార్షికోత్సవం జరిగిందట కదా!

రాకేష్ - అవును సర్! ఆ విషయమే మీకు వివరిద్దామని ఫోన్ చేశాను.

శ్రీనివాస్ - ఒక నిమిషం రాకేష్ కాగితం కలం తీసుకుంటాను......ఇంకచెప్పు బాబు

రాకేష్ - నిన్న మా కళాశాల వార్షికోత్సవం వైభవంగా జరిగింది జూనియర్ కళాశాలల జిల్లా అధికారి ముఖ్య అతిథిగా వచ్చాడు

శ్రీనివాస్- అవునా ముఖ్య అతిథి ఏమని ఉపన్యసించారోచెప్పగలవా? రాకేష్--

మా జిల్లా విద్యాశాఖాధికారి ఏనుగు నరసింహారెడ్డి గారి ఉపన్యాసం చాలా ఉత్తేజ కరంగా సాగింది. జీవిత లక్ష్యం కొరకు కృషి సాధన ఏకాగ్రత అవసరమని వివరించారు

శ్రీనివాస్ - బాగుంది రాకేష్ ఇంకా వివరాలు చెప్పగలవా ?

రాజేష్- వార్షికోత్సవం సందర్భంగా ఆటల పోటీలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు

శ్రీనివాస్- ఇంకా ఏయే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

రాకేష్ - తెలుగుభాష గొప్పదనాన్ని తెలిపే నాటిక, నృత్యాలు, పాటలు, హాస్య సంభాషణలు, ధ్వన్యనుకరణ మొదలైన అంశాలతో రెండు గంటల పాటు కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. అందరికీ బాగా నచ్చాయి. ఫోటోలు ఈమెయిల్ చేస్తాను సార్. రేపటి మీ పత్రికలో ఫోటోలు వివరాలు ప్రచురిస్తారా ?

శ్రీనివాస్ - తప్పకుండా ప్రచురిస్తాం.

రాకేష్ - ధన్యవాదాలు సర్

14. **ఆంగ్లములో ఇవ్వబడిన ఈ కింది అంశాన్ని తెలుగులోకి అనువదించండి.** **1×6=6**

క్రమశిక్షణ అనేది ప్రతి వ్యక్తిని అదుపులో ఉంచుతుంది. ఇది ఒక వ్యక్తి జీవితంలో పురోగతి సాధించడానికి మరియు విజయం సాధించడానికి ప్రేరేపిస్తుంది. ప్రతి ఒక్కరూ జీవితంలో క్రమశిక్షణను అనేక పద్ధతులలో అనుసరిస్తారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ యొక్క అవసరం జీవితంలో ఎంతైనా ఉంది. కొంతమంది దీనిని తమ జీవితంలో ఒక భాగంగా భావిస్తారు మరియు కొందరు అలా చేయరు. క్రమశిక్షణ ఒక వ్యక్తిని సరైన మార్గంలో నడిపించే సాధనం.

***************